RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 15 జూన్ 2026 సోమవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:14

# హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం 'ముసి'

**నగర**

**ఆత్మ 'సలార్ జంగ్ మ్యూజియం'**

**ప్రపంచ నాగరికతలను భద్రపరిచిన సలార్ జంగ్**

**చరిత్రను, భవిష్యత్తును గుండెకు హత్తుకున్న నగరం హైదరాబాద్**

**మత సామరస్యానికి.. లౌకికత్వానికి**

**సాలర్ జంగ్ మ్యూజియం సజీవ సాక్ష్యం**

**వారసత్వ సంపదతో వేలాది మందికి జీవనోపాధి**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

నగరం కొన్ని సంస్థలను నిర్మిస్తే.. మరికొన్ని సంస్థలు ఆ నగర ఆత్మనం నిర్మిస్తాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. సలార్ జంగ్ మ్యూజియం హైదరాబాద్ నగర ఆత్మకు ప్రతిరూపమని అన్నారు. సలార్ జంగ్ మ్యూజియం 75వ వసంతాల వేడుకలతో పాటు, మీర్ యూసుఫ్ అలీఖాన్ (సలార్ జంగ్-3) 137వ జయంతి ఉత్సవాల్లో ఆయన ఆదివారం నాడు పాల్గొన్నారు. ఈ సందర్భమగా ఆయన మాట్లాడుతూ.. ?ప్రపంచాన్ని ఒడిసిపట్టిన మహోన్నత వ్యక్తి సలార్ జంగ్-3 అన్నారు. సాధారణంగా మనం మన కళ్ళజోడు, మొబైల్ ఫోన్, కార్ కీస్ లాంటి చిన్న వస్తువులనే మర్చిపోతుంటాం. కానీ సలార్ జంగ్-3 ఏకంగా ప్రపంచ నాగరికతలనే భద్రపరిచారని అన్నారు. 43 వేల కళాఖండాలను సేకరించడం అంటే అది కేవలం సేకరణ కాదం.. కళలపై ఆయనకున్న అపారమైన భక్తి అని చెప్పారు. ప్రపంచంలోని అరుదైన సౌందర్యాన్ని, చరిత్రను తన సొంత నిధుల నుంచి సేకరించి.. వాటన్నింటినీ ప్రజల ఆస్తిగా మార్చిన ఆయన ఉదారత సాటిలేనిదని చెప్పారు. ఈ మ్యూజియంలో హిందువుల కాంస్య విగ్రహాలు, పవిత్ర ఖురాన్ ప్రతిమలు, క్రైస్తవ మడోన్నా శిల్పాలు, బౌద్ధ కళాఖండాలు ఒకే చోట కొలువై ఉన్నాయని చెప్పారు. విష్ణుమూర్తి దశావతారాలు, ఖురాన్ శ్లోకాలు కలిసి ఉన్న ఆచార వస్తువులు ఇక్కడి ప్రత్యేకతగా ఆయన అభివర్ణించారు. ఇది మత సామరస్యానికి ప్రసంగం కాదు.. లౌకికత్వానికి సజీవ సాక్ష్యం. ఇదే దక్కన్ గంగా-జమునా తెహజీబ్ అని చెప్పారు.

మ్యూజియం పక్కనే ప్రవహించే ముసి నది అంటే హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం అని అన్నారు. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ముసి నదిని ప్రక్షాళన చేసి, లండన్ లోని థేమ్స్, పారిస్ లోని సీన్ నది తరహాలో అంతర్జాతీయ స్థాయి రివర్ ఫ్రంట్‌గా మార్చడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సలార్ జంగ్ మ్యూజియం కేవలం ఒక ఒంటరి భవనంగా కాకుండా.. అభివృద్ధి చెందిన ముసి రివర్ ఫ్రంట్‌కు ఒక సాంస్కృతిక కిరీటంగా మారబోతోందన్నారు. పర్యాటకులు నది గుండా ప్రయాణిస్తూ, ఇక్కడి వారసత్వ వీధుల్లో నడుస్తూ, చారిత్రక కళాఖండాలను వీక్షించేలా ఒక అద్భుతమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని అన్నారు.

హైదరాబాద్ అంటే కేవలం చార్మినార్ మాత్రమే కాదు.. సైబర్ టవర్స్ నగరం కూడా అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ అంతే వేగంగా ఎదుగుతోందిని చెప్పారు. బిర్యానీతో పాటు బయోటెక్నాలజీ, ఐటీ, ఫార్మా రంగాల్లో గ్లోబల్ పవర్‌హౌస్‌గా ఉన్నాం. హైదరాబాద్ ఎప్పుడూ చరిత్రకు, భవిష్యత్తుకు మధ్య దేనినో ఒకదానినే ఎంచుకోలేదు.. రెండింటినీ రెండు చేతులా గుండెకు హత్తుకుందన్నారు.

చార్మినార్, గోల్కొండ, కుతుబ్ షాహీ సమాధులు, చౌమహల్లా, ఫలక్‌నుమా ప్యాలెస్‌లతో కూడిన ఓల్డ్ సిటీ హెరిటేజ్ సర్క్యూట్‌ను సలార్ జంగ్ మ్యూజియంతో అనుసంధానిస్తామని అన్నారు. మెరుగైన రవాణా సౌకర్యాలు, నైట్ టూరిజం, తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో గైడెడ్ వాక్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వారసత్వం అనేది కేవలం గర్వపడటానికే కాదు.. స్థానిక గైడ్‌లు, కళాకారులు, హోటళ్లు, రవాణా రంగాల ద్వారా వేలాది మందికి జీవనోపాధి కల్పించడానికి ఉపయోగపడాలన్నారు. తెలంగాణలోని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్ వరకు ప్రతి విద్యార్థి ఈ మ్యూజియాన్ని సందర్శించి 'ఇది నా ఆస్తి' అనే ఆత్మవిశ్వాసాన్ని పొందాలన్నారు. మ్యూజియం అనేదినిశ్శబ్దంగాఉండేప్రదేశం కాకూడదన్నారు. మ్యూజియం అనేది ప్రశ్నలతో సజీవంగా ఉండాలి.ఇందుకోసం పాఠశాలలు, విశ్వవిద్యాలయాలతో (University of Hyderabad, IITs, IIITs, ISB) ప్రత్యేక భాగస్వామ్యం కుదుర్చుకుంటామని చెప్పారు.

అలాగే హైదరాబాద్‌కు ఐటీ, బిజినెస్ పనుల మీద వచ్చే గ్లోబల్ ఇన్వెస్టర్లు కేవలం బోర్డ్‌రూమ్‌లకే పరిమితం కాకుండా.. కనీసం ఒక రోజు సలార్ జంగ్ మ్యూజియాన్ని సందర్శించి, చార్మినార్ వద్ద ఇరానీ చాయ్ తాగి ఇక్కడి సంస్కృతిని ఆస్వాదించాలని ఆయన కోరారు. మన బిర్యానీ, హలీమ్, చాయ్ కేవలం ఆహార పదార్థాలు కావు.. తెలంగాణ సాంస్కృతిక ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభాలన్నారు.





ఈ 75 ఏళ్ల ప్రయాణంలో మ్యూజియాన్ని కాపాడుకుంటూ వస్తున్న క్యూరేటర్లు, కన్సర్వేటర్లు, సెక్యూరిటీ, క్లీనర్లు, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. మీరే హైదరాబాద్ జ్ఞాపకాలకు అసలైన కాపలాదారులు. సలార్ జంగ్-3 సేకరించిన ఈ అమూల్యమైన సంపదను మరింత ఆధునీకరించి, భవిష్యత్తు తరాలకు సగర్వంగా అందించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.



## రాత్రి వేళల్లో దొంగలపట్ల కాలనీల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ,మేడిపల్లి ఎస్ ఐ పి.శ్రీను





హైద్రాబాద్ (మేడిపల్లి)రాత్రి వేళల్లో దొంగలపట్ల కాలనీల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేడిపల్లి ఎస్ ఐ పి.శ్రీను హెచ్చరించారు.సూరజ్ నగర్ కాలనిలో సిసి కెమెరాల వైర్ కటింగ్ విషయం పై ఆదివారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ పి.శ్రీను కలిసి కాలనీ అసోసియేషన్ సభ్యులు.పిర్యాదు చేసారు.ఈ సందర్బంగా ఎస్ ఐ శ్రీను మాట్లాడుతూ ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అదేవిధంగా, కాలనీ భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా సూరజ్ నగర్ కాలనీలో రెగ్యులర్ పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని కోరడం జరిగింది. దీనిపై స్పందించిన ఎస్సై వెంటనే పెట్రోలింగ్ సిబ్బందికి ఫోన్ చేసి, ప్రతిరోజూ సూరజ్ నగర్ కాలనీలో పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.అలాగే, పెట్రోలింగ్ నిర్వహించినట్లు నమోదు చేయడానికి ఒక "పాయింట్ బుక్" ఏర్పాటు చేయాలని కాలనీ సభలకు సూచించారు. ఇకపై పెట్రోలింగ్ సిబ్బంది కాలనీని సందర్శించిన ప్రతిసారి ఆ పాయింట్ బుక్‌లో సంతకం చేసి వెళ్తారన్నారు.కాలనీ భద్రతను మరింత మెరుగుపరచదానికి కాలనీ వాసులు పోలీసులకు సహకరించాలని కోరారు.ఎస్ ఐ ని కలిసిన వారిలో కాలనీ అసోసియేషన్ స్టీరింగ్ కమిటీ చెర్మెన్ లక్ష్మయ్య నేత, అధ్యక్షులు రవిచంద్ర.ప్రధాన కార్యదర్శి కపిల్,కోశాధికారి జగదీష్,సీనియర్ సభ్యులు వెంకటేశ్వరులు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## ఎస్టీ కాలనీలో మానవ హక్కుల అవగాహన సదస్సు




భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 14 బోర్గంపహాడ్మండలం, ముసలిమడుగు గ్రామ పంచాయతీలోని ఎస్టీ కాలనీలో భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు గొగ్గిల నారాయణ అధ్యక్షతన నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మానవ హక్కుల అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ వెంకన్న మరియు సంస్థ జాతీయ చైర్మన్ అనంతుల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సంధ్భంగా సంస్థ జాతీయ చైర్మన్ మాట్లాడుతూ ప్రతీకొకరికి మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి అని ఆయన తెలిపారు.అందరికి సమానహక్కులు కల్పించడమే లక్ష్య మన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ అధికారుల సహకారంతో వారి హక్కుల కోసం ఈ సంస్థ పనిజేస్తుందన్నారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ అందించే దిశగా రాజ్యాంగబద్దంగా పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా ప్రతీ గృహిణిచదువుకోవాలని ఇంట్లో గృహిణి చదువుకుంటే ఇంటిల్లిపాది విద్యావంతులుగా అవుతారని అంతేకాక నాగరికత తెలుస్తుందని తెలిపారు. అందుకనే ప్రతీ ఒక్కరు చదువుకోవాలని అప్పుడే వారు వారి హక్కులు సాధించడంలో సఫలం అవుతారని తెలిపారు.

ఈ సందర్బంగా హ్యూమన్ రైట్స్ విమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ అనంతుల శ్రీనివాస్ కు బూర్గం పహాడ్ మండలం ముసలి మడుగు గ్రామము హ్యూమన్ రైట్స్ సభ్యులకు అవగాహనా సదస్సుకు విచ్చేసిన వారికీ నేషనల్ సెక్రటరీ గూడెపు. మాధవి మరియు నేషనల్ సెక్రటరీ ఇా. పద్మావతి గారు.శుభాభినందనలు తెలిపారు.

# లక్ష్మారెడ్డి కాలనీ ముఖద్వారాన్ని ప్రారంభించిన కాలని వ్యవస్థాపకులు బొబ్బల లక్ష్మారెడ్డి












హైద్రాబాద్ (బోడుప్పల్)జూన్ 14: మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని బొల్లిగూడ లక్ష్మారెడ్డి కాలనీ లో రెండు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ముఖద్వారాన్ని లక్ష్మారెడ్డి కాలనీ వ్యవస్థాపకులు బొబ్బల లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కాలనీ ముఖద్వారాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి కాలనీ అధ్యక్షులు ఆముదాల మల్లారెడ్డి బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కిషోర్ గౌడ్, సూరజ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ రవిచంద్ర, బాలాజీ నగర్ కాలనీ అధ్యక్షులు సోమయ్య, సూరజ్ నగర్ కాలనీ స్టీరింగ్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య నేత,సూరజ్ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు రవికుమార్ ,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పడతం లోకేష్, బిజెపి నాయకులు గండిపల్లి రాజు, లక్ష్మారెడ్డి కాలనీ ప్రధాన కార్యదర్శి ఎండి పాషా, కోశాధికారి మహేందర్, తదితరులు హాజరయ్యారు ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి కాలనీ వ్యవస్థాపకులు బొబ్బల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాలనీలో నివసించే ప్రజలు ఒక్కొక్కరు సహాయ సహకారాలు అందించుకుంటూ అన్నదమ్ముల వలె మెదులుతూ కాలనీ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు ఇప్పటివరకు ప్రక్క కాలనీలో లేనివిధంగా కాలనిలో అమ్మవారి మందిరం, కమిటీ హాల్ తో పాటు చిన్నపిల్లలు ఆడుకోవడానికి పార్టన కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు మునుముందు కూడా కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

## రక్త దాత అఖిల్ ని అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల



హైద్రాబాద్ జూన్ 14 ప్రపంచ రక్త దాతల దినోత్సవ సందర్భంగా నేడు లోక్ భవన్ (రాజ్ భవన్) యందు జరిగిన రక్తదాన శిబిరంలో రక్తదానము చేస్తున్న కూకట్పల్లి బాలాజీ నగర్ కాలనీ వాసి అఖిల్ ని అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందిస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల

## స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (SBI RSETI) లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన నిర్మలా జగ్గారెడ్డి





స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (SBI RSETI), సంగారెడ్డిలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ (TGIIC) ఛైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మగ్గం శిక్షణ పూర్తి చేసిన శిక్షణార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ పుష్పగుచ్ఛంతో నిర్మల జగ్గారెడ్డి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం శిక్షణార్థులందరూ కరతాళధ్వనులతో ఆమెకు హృదయపూర్వక స్వాగతం తెలిపారు.కార్యక్రమంలో భాగంగా బ్యూటీ పార్లర్ శిక్షణ పొందుతున్న 34 మంది శిక్షణార్థినులు రూపొందించిన బ్రైడల్ మేకప్ ప్రదర్శనను నిర్మల జగ్గారెడ్డి తిలకించి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అమ్మవారి గెటప్, భారతమాత గెటప్‌తో పాటు వివిధ సాంప్రదాయ అలంకరణలతో శిక్షణార్థినులు చేసిన ప్రదర్శనలు ఆమెను విశేషంగా ఆకట్టుకున్నాయి.





**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ గోషామహల్ నియోజక వర్గం ఓటరు జాబితా ,బీఎల్ఎ సభ్యులకు సమగ్ర అవగహన కల్పించేందుకు రూబి ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈకార్యాక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతారోహిత్ ,గోషామహల్ నియోజకవర్గ ఇంఛార్జ్ ఎం.సునీతారావ్ , నర్మదా సింగ్ ,షామొహమ్మద్ ఆరీఫ్, తదితరులు పాల్గోన్నారు.

# వర్షాల పైన అప్రమత్తంగా ఉండాలి.

**అలసత్వం ప్రదర్శించే అధికారులపైన కఠిన చర్యలు**

**కోర్ అర్బన్ రీజియన్ లో మరింత అప్రమత్తంగా ఉండాలి**

**వర్షం కారణంగా ట్రాఫిక్ జాం అయితే సహించను**

**వర్షాల సమయంలో అధికారులు, పోలీసులు రోడ్ల పై ఉండాల్సిందే**

**అవసరమైతే నేనూ రోడ్ మీదికి వస్తా..**

**సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు**

హైదరాబాద్..వర్షాల సమయంలో అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన తేల్చిచెప్పారు. అలసత్వంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పేవిలియన్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వైద్య ఆరోగ్య శాఖ, పోలీసు శాఖ, వ్యవసాయ శాఖ, వాతావరణ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

జూన్ 9న కోర్ అర్బన్ రీజియన్‌లో వర్షం కారణంగా ఏర్పడిన పరిస్థితులపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. సైబరాబాద్‌తో పాటు అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కావడంతో నగరవాసులు ఇబ్బందులు పడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మున్సిపల్, పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తం కాలేదన్నారు . వర్షాల సన్నద్ధతపై జూన్ 1న సమీక్ష నిర్వహించి తాను స్వయంగా అనేక సూచనలు చేశానని గుర్తుచేశారు. అయినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.జూన్ 9న వర్షం సమయంలో మున్సిపల్, పోలీసు అధికారుల మధ్య సమన్వయం లోపించిందన్నారు. ఈ పరిస్థితికి గల కారణాలను విశ్లేషించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్‌లను ఆదేశించారు. మరో సారి ఇలాంటి పరిస్థితి వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

వాతావరణ శాఖ సూచనల మేరకు వర్షాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షం సమయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైడ్రా, ట్రాఫిక్, జలమండలి సిబ్బందితో పాటు సివిల్ పోలీసులు కూడా క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనన్నారు. పోలీసు కమిషనర్ నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు రోడ్లపైకి రావాల్సిందేనని తేల్చిచెప్పారు. అవసరమైతే తాను కూడా రోడ్డుపైకి వస్తానని ముఖ్యమంత్రి అన్నారు. వర్షం కారణంగా ట్రాఫిక్ జామ్ అయితే ఇకపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ విభాగంలోని ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డీజీపీకి సూచించారు. మానవ తప్పిదాల వల్ల సమస్యలు తలెత్తితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించనని హెచ్చరించారు.

వర్షాల సమయంలో ఏర్పడే వాటర్ లాగింగ్ పాయింట్లు, బ్లాక్ స్పాట్లు, ట్రాఫిక్ జామ్ అయ్యే ప్రాంతాల డేటా ఆధారంగా అధికారులు సన్నద్ధం కావాలని సూచించారు.

వర్షం కారణంగా పలు చోట్ల చెట్లు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ పునరుద్ధరణ వెంటనే జరగాలని సూచించారు. అవసరమైన చోట్ల మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. వర్షం సమయంలో విద్యుత్ శాఖ సిబ్బంది అంతా క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని ఆదేశించారు.

వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల వద్ద పటిష్ట చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ అధికారులకు సూచించారు. మాన్యువల్ ప్రకారం ప్రాజెక్టుల నిర్వహణ ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రాజెక్టుల వద్ద సంబంధిత ఇంజినీర్లు తప్పనిసరిగా స్థానికంగా ఉండాలని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ప్రాజెక్టులను వదిలి వెళ్లే ఇంజినీర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ కార్యదర్శిని ఆదేశించారు.ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులు, నిర్వహణకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాకు సూచించారు.

వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని ముఖ్యమంత్రి సూచించారు. ముఖ్యంగా విత్తనాలు, యూరియా పంపిణీపై దృష్టి సారించాలన్నారు. రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. యూరియా స్టాక్ , పంపణి కోసం స్థానిక వ్యవసాయ అధికారిని



బాధ్యుడిగా నియమించడంతో పాటు రెవెన్యూ సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. సన్న వడ్ల కోసం వ్యవసాయ శాఖ ప్రకటించిన ఎనిమిది రకాల విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

వర్షాల కారణంగా తాగునీరు కలుషితం కాకుండా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. గతంలో తాగునీటి కాలుషితం కారణంగా జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు నిర్వహించాలని జలమండలి అధికారులను ఆదేశించారు.నీటి కలుషితం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షాల కారణంగా నీటి నిల్వలు ఏర్పడి అపరిశుభ్ర వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్నందున శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జలమండలి, వైద్య ఆరోగ్య శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్‌కు ముఖ్యమంత్రి సూచించారు. పోలీసు, ట్రాఫిక్, ఫైర్, హైడ్రా, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు.

## ఎస్సీ సామాజిక నేతలతో కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం.

## బిఎస్సీ సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్న నేతలు..



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 14**బిమంత్రి సీతక్క ఆదేశాల మేరకు, ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ సామాజిక నేతల సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో పార్టీ బలోపేతం కోసం ఎస్సీ సామాజిక వర్గ నాయకులు మరింత చురుకుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలను బలోపేతం చేసి, ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కారం దిశగా ముందుకు సాగాలని సూచించారు.

బిఅలాగే ఎస్సీ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ గతంలో అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను నాయకులు వివరించారు. విద్య, ఉపాధి, గృహాలు, ఆర్థిక సహాయం వంటి అనేక రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేసిందని తెలిపారు.

భవిష్యత్తులో పార్టీ విస్తరణ, కమిటీల ఏర్పాటు, సభ్యత్వ నమోదు, యువతను పార్టీలోకి ఆకర్షించడం వంటి అంశాలపై ముందస్తు ప్రణాళికను చర్చించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత చేరువై కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు....

బిఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చిటమట రఘు, ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్ ఖాన్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండగోర్ల పోషయ్య చెన్నూరి బాలరాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కర్ణ సత్యం,రామన్నగూడెం సర్పంచ్ గద్దల నవీన్,శంకరాజుపల్లి సర్పంచ్ దేవులపల్లి విజయకుమార్, జిల్లా నాయకులు ముక్కెర లాలయ్య, వార్డు సభ్యులు ముమ్మనేని రమేష్, జిల్లా మైనార్టీ నాయకులు. వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధు ఎండి సిరాజ్,శివాలయం చైర్మన్ మదూరి ప్రసాద్, కొండగొర్ల శ్రీనివాస్,జాడి సత్యనారాయణ,సునరికాని శ్రీనివాస్,మామిడి రాము, కుక్కల రాములు,గంపల శివ కుమార్ పడిదల హానుమంతు,చంటి,సూడిది బక్కయ్య, ఎల్లయ్య ,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఈనెల 19 గాంధీ భవన్ లో మేఘా జాబ్ మేళా

## ఎంపీ అనిల్ యాదవ్



100 కంపెనీలు గాంధీ భవన్ కు వస్తున్నాయి నిరుద్యోగ యువత అందరూ జాబ్ మేళా ను ఉపయోగించుకోవాలి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లక్ష మందికి వివిధ రంగాల్లో ఉద్యోగఅవకాశాలు కల్పించింది

రాహుల్ గాంధీ విద్యా వ్యవస్థ పై పోరాటం చేస్తున్నారు

విద్యార్థుల జీవితం తో ఆడుకుంటున్న కేంద్రం పై యువనాయకుడు రాహుల్ గాంధీ పోరాటం చేస్తుండు

కేంద్ర ప్రభుత్వం పేపర్ లీకేజ్ చేసి విద్యార్థుల జీవితాల తో అడ్డుకుంటుంది

మోడీ ఏడాది కి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నడు

కానీ మోడీ ఉన్న ఉద్యోగాలు పీకేస్తుండు

మోడీ 12ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా ఆయన దేశానికి ఏమి చేశాడని సంబరాలు చేస్తున్నారు

బీజేపీ నాయకులు చెప్పాలి

ఇందిరా గాంధీ, నెహ్రూ, రాజీవ్ గాంధీ పీవీ నర్సింహా రావు చేసి అభివృద్ధి కి పేరు మార్చి మోడీ బజన చేస్తుండు

కేటీఆర్ కుటుంబంలో అందరూ వెన్నుపోటు దారులేఎవరు ఎవరికి వెన్నుపోటు పొడుస్తున్నారో ప్రజలకు తెలుసు


## సేవే లక్ష్యం.. రక్తదానమే స్ఫూర్తి

## -100 సార్లు రక్తదానం లక్ష్యంగా కానిస్టేబుల్ ఎస్.కె. లాల్ మొహమ్మద్...



**ములుగు జిల్లా ప్రజాబలం కన్నాయిగూడెం, జూన్ 14:** ప్రజల భద్రత కోసం పోలీస్ విధులు నిర్వహిస్తూనే, మానవత్వాన్ని చాటుతూ రక్తదానంతో ఎందరో ప్రాణాలను కాపాడుతున్న కానిస్టేబుల్ ఎస్.కె. లాల్ మొహమ్మద్ సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయి.,శ్రీ రక్తదానాన్ని తన జీవిత ధ్యేయంగా మార్చుకొని సమాజ సేవలో ముందంజలో నిలుస్తున్నారు. అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన ఆయన 2009లో ప్రారంభించిన రక్తదాన ప్రయాణాన్ని నేటికీ నిరంతరంగా కొనసాగిస్తున్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు.ఇప్పటివరకు 35 సార్లు రక్తదానం చేసి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న అనేక మంది ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషించారు.ప్రతి సంవత్సరం కనీసం రెండు సార్లు రక్తదానం చేయడాన్ని అలవాటుగా మార్చుకున్న లాల్ మొహమ్మద్, జీవితంలో 100 సార్లు రక్తదానం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే రక్తదానం చేస్తూ, పేదలకు మరియు అవసరమైన వారికి నేరుగా ఉపయోగపడాలనే సేవాభావాన్ని చాటుతున్నారు.“రక్తదానం అనేది ప్రాణదానం. ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేయడానికి ముందుకు రావాలి” అని ఆయన పిలుపునిచ్చారు. పోలీస్ విధుల్లో నిబద్ధతతో పాటు సామాజిక బాధ్యతను కూడా సమర్థవంతంగా నిర్వర్తిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.వైద్య నిపుణుల ప్రకారం రక్తదానం వల్ల అవసరమైన వారికి ప్రాణరక్షణ కలగడమే కాకుండా, దాత ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడటంతో పాటు కొత్త రక్తకణాల ఉత్పత్తికి దోహదపడుతుంది.సేవా భావం, అంకితభావం, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్న కానిస్టేబుల్ ఎస్.కె. లాల్ మొహమ్మద్ సేవలను ప్రజలు, అధికారులు అభినందిస్తున్నారు. రక్తదానాన్ని ఉద్యమంగా మార్చి మరింత మందికి స్ఫూర్తినివ్వాలన్న ఆయన సంకల్పం అభినందనీయం.

## పేద విద్యార్థి చదువు కు వెస్సో రూ.55 వేలసాయం




విజయవాడ జూన్ 14; విజయవాడ కు చెందిన పరసా నాగలక్ష్మి (39) గత పదేళ్లుగా తన కుటుంబాన్ని ఒంటరిగా పోషిస్తున్నారు. ఆమె భర్త కృష్ణ, గతంలో లారీ క్లీనర్‌గా పనిచేసేవారు. అయితే ఆయన కుటుంబాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయి, అప్పటి నుండి కుటుంబ బాధ్యతలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదు నాగలక్ష్మి మరో ఇంటి పనిమనిషి గా పనిచేస్తూ తన ఇద్దరు కుమారులను పోషిస్తున్నారు.

ఆమె పెద్ద కుమారుడు ప్రతాప్ (16) తెలివైన, కష్టపడి చదివే విద్యార్థి. అతను 2025 సంవత్సరంలో జరిగిన పదో తరగతి (రాజ) పరీక్షల్లో 600 మార్కులకు గాను 565 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. బాలుడి విద్యా ప్రతిభను గుర్తించిన వెస్సో గత సంవత్సరం అతని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ట్యూషన్ ఫీజు గౌరవ దాతల సహకారంతో చెల్లించింది. ప్రతాప్ చక్కగా చదివి, 2026లో నిర్వహించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 470 మార్కులకు గాను 428 మార్కులు సాధించాడు.

ప్రస్తుతం ప్రతాప్ రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ ట్యూషన్ ఫీజు గా రూ.55,000/- చెల్లించాల్సి ఉంది. అందుకోసం అతని తల్లి నాగలక్ష్మి విజయవాడ లోని శరత్ చంద్ర కళాశాలలో రెండవ సంవత్సరం ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు ఆర్థిక సహాయం అందించాలని వెస్సోను సంప్రదించారు. స్పందించిన వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో 55 వేల రూపాయలను వెస్సో కోశాధికారి టేకి వీ వీ డి వరప్రసాద్ మరియు ఏపీ ట్రాన్స్కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీవీఆర్కే ప్రసాదుల ద్వారా నేరుగా కాలేజ్ కు చెల్లించారు. ఈ సందర్భంగా వెస్సో వెస్సో ట్రస్ట్ అధ్యక్షుడు బంగారు తాతారావు మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనపరుస్తున్న ఒక పేద విద్యార్థి ఇంటర్ పూర్తి చేయడానికి సహాయపడిన గౌరవ దాతలకు పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు.

# ప్రజాపథంలో 65 వసంతాల 'భట్టి' ప్రస్థానం..

# తెలంగాణ ప్రగతి రథసారథికి జన్మదిన జేజేలు!





తెలంగాణ రాజకీయ యవనికపై ప్రజల నాడిని పట్టి చూసి, వారి గుండె చప్పుడును పాలనా విధానాలుగా మలచగల అరుదైన ప్రజా నాయకుడు మల్లు భట్టి విక్రమార్క. కేవలం అధికార పీఠాలకే పరిమితం కాకుండా, నిరంతరం జనం మధ్య నడుస్తూ, జనంతోనే శ్వాసిస్తూ అసాధారణ ప్రజాదరణను సొంతం చేసుకున్నారాయన. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రభుత్వ ప్రధాన విప్, డిప్యూటీ స్పీకర్‌గా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎల్పీ నేతగా, ప్రతిపక్ష నాయకుడిగా ఆయన అందించిన సేవలు రాజకీయ శ్రేణులకు దిక్సూచిగా మారాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రిగా అత్యంత కీలక బాధ్యతలు నిర్వహిస్తూ, రాష్ట్ర సమగ్ర పునర్నిర్మాణానికి ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారు. జూన్ 15, 2026 సోమవారం నాడు ఆయన 65వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్న శుభ సందర్భాన.. ఆయన బాల్య ప్రస్థానం, సుదీర్ఘ ప్రజా పోరాటాలు, ఆర్థిక క్రమశిక్షణతో కూడిన పరిపాలనా విధానాలపై ప్రత్యేక కథనం.

**కష్టాల కొలిమిలో కాగిన నాయకత్వం**

మల్లు భట్టి విక్రమార్క 1961 జూన్ 15న ఖమ్మం జిల్లా వైరా మండలం పరిధిలోని స్నానాల లక్ష్మీపురం అనే ఒక సాధారణ గ్రామీణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు మల్లు అఖిలాండ, మల్లు మాణిక్యం. తండ్రి మాణిక్యం వ్యవసాయ వృత్తిని కొనసాగిస్తూనే గ్రామీణ వైద్యుడిగా (ఆయుర్వేదం) పేదలకు ఎనలేని సేవలు అందించేవారు. నాటి సామాజిక-ఆర్థిక అసమానతలు, రవాణా సౌకర్యాల లేమి వంటి కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూనే భట్టి విక్రమార్క తన ప్రాథమిక విద్యను పూర్తి చేశారు.

పాఠశాలకు వెళ్లేందుకు ప్రతిరోజూ కాలినడకన దాదాపు ఏడు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేది. ఈ బాల్య అనుభవాలు, పల్లెటూరి కష్టాలు ఆయనలో క్షేత్రస్థాయి ప్రజల అవసరాలు మరియు అణగారిన వర్గాల సమస్యలపై లోతైన సానుభూతిని, అవగాహనను నింపాయి. అందుకే భట్టి విక్రమార్క గారికి ప్రజల కష్టాలు కేవలం అధికారుల నివేదికల ద్వారా 'వినిపించేవి' కావు.. స్వయంగా 'అనుభవించినవి.

**కాంగ్రెస్‌కు జీవం పోసిన చారిత్రక 'పీపుల్స్ మార్చ్'.. ఒక నిశ్శబ్ద విప్లవం**

రాజకీయాల్లో యాత్రలు చేయడం ఒక ఎత్తు.. కానీ భట్టి విక్రమార్క గారు చేపట్టిన "పీపుల్స్ మార్చ్" పాదయాత్ర తెలంగాణ రాజకీయ చరిత్రను మలుపు తిప్పిన ఒక మైలురాయి. 2019లో కాంగ్రెస్ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న వేళ, అధిష్టానం ఆదేశంతో సీఎల్పీ నేతగా భట్టి బాధ్యతలు చేపట్టి, అసెంబ్లీలో నాటి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గర్జించారు. ఆ గర్జనే క్షేత్రస్థాయిలో 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రగా రూపాంతరం చెందింది.

2023 మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా పిప్రి గ్రామంలో ప్రారంభమైన ఈ సుదీర్ఘ పాదయాత్ర 109 రోజుల పాటు, 36



నియోజకవర్గాల్లోని 600 పైగా గ్రామాలను తాకుతూ 1,365 కిలోమీటర్ల మేర సాగింది. ఎండను, వానను లెక్కచేయక సాగిన ఈ యాత్రలో నాటి ధరణి పోర్టల్ లోపాలు, కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల దగాను ప్రజల తరఫున నిలబడి ఎండగట్టారు. దేవరకొండ సమీపంలో 1,000 కిలోమీటర్ల మైలురాయి దాటినందుకు గుర్తుగా ప్రత్యేక స్థూపాన్ని ఆవిష్కరించారు. జూలై 2, 2023న ఖమ్మంలో రాహుల్ గాంధీ గారి సమక్షంలో ముగిసిన ఈ యాత్రే, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బలమైన పునాది వేసింది.

**అధికార హోదాను దాటిన మానవత్వం.. గంగూబాయి, లక్ష్మీబాయిలపై ఆదరణ**

భట్టి విక్రమార్క రాజకీయ ప్రస్థానం అంతా మానవీయ కోణంతో కూడుకున్నది. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఆదిలాబాద్ జిల్లా దేవగూడ గ్రామంలో గంగూబాయి, లక్ష్మీబాయి అనే ఇద్దరు సామాన్య ఆదివాసీ మహిళలు ఆయనకు ఆతిథ్యమిచ్చి, ఆత్మీయంగా చద్ది అన్నం పెట్టారు.

సహజంగా నాయకులు ఎన్నికల తర్వాత



ఇవన్నీ మర్చిపోతుంటారు. కానీ, భట్టి విక్రమార్క తాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా అత్యున్నత బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఆ పేద మహిళలను మరువలేదు. తన కుమారుడి వివాహ వేడుకకు వారిని ప్రత్యేకంగా హైదరాబాద్‌కు రప్పించి, సముచితంగా గౌరవించి తన అపూర్వమైన మానవీయ కోణాన్ని చాటుకున్నారు. అధికార హోదాలు మారినా ఆత్మీయత మారదని నిరూపించిన అరుదైన ప్రజా నాయకుడు ఆయన.

**రాష్ట్రాన్ని అప్పుల నుంచి అభివృద్ధి వైపు నడిపించిన భట్టి**

ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన భట్టి విక్రమార్క గారి ముందున్నది పూలపాన్పు కాదు.. ముళ్ల బాట. గత పాలనలోని అస్తవ్యస్తమైన ఖజానా స్థితిని ఏమాత్రం దాచకుండా, పూర్తి పారదర్శకతతో రాష్ట్ర ప్రజల ముందు ఆర్థిక శ్వేతపత్రం (White Paper) రూపంలో ఉంచడం ఆయన నిఖార్సైన నిజాయితీకి నిదర్శనం. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి ప్రగతి వైపు నడిపించేందుకు, ఈ 30 నెలల స్వల్ప కాలంలో తెలంగాణ భవిష్యత్తు కోసం ఆయన వందల రోజుల పాటు నిద్రలేని రాత్రులు గడిపారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు నెల మధ్యలో కూడా జీతాలు రాని దుస్థితి ఉండేది. కానీ భట్టి గారి ఆర్థిక క్రమశిక్షణ, నిరంతర పర్యవేక్షణ వల్ల నేడు తెలంగాణలో నెల తిరిగేసరికి... ఒకటో తారీఖునే ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు పడుతున్నాయి. ఈ ఒక్క మార్పు చాలు ఆయన పాలనా దక్షతకు నిలువెత్తు సాక్ష్యం.

**రేవంత్, భట్టి జోడెడ్ల పాలన -- 2047 నాటికి గ్లోబల్ ఎకానమీగా తెలంగాణ**

నేడు తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ప్రధాన కారణం.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అద్భుత సమన్వయం. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న 'జోడెద్దులు'గా వీరిద్దరూ అహర్నిశలు శ్రమిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు, ఆశయాలకు ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్క తనదైన మేధోమథనంతో బలమైన ఆర్థిక చేదోడును అందిస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే 2047 నాటికి తెలంగాణను త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చడమే లక్ష్యంగా సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సుదీర్ఘ, ప్రతిష్టాత్మక లక్ష్యానికి కావలసిన పక్కా వ్యూహాత్మక ప్రణాళికల రూపకల్పనలో భట్టి విక్రమార్క అత్యంత కీలక భూమిక పోషిస్తున్నారు.

**సమగ్ర ప్రగతి.. మహిళా సాధికారతకు 'హరిత శక్తి' ఊతం**

ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గ అభివృద్ధి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలువుతున్న ప్రజా రంజక పాలన వరకు భట్టి ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. పేదవాడి సొంతింటి కలను నిజం చేసే ఇందిరమ్మ ఇళు _, అన్నదాతల కళ్లలో ఆనందం చూసే రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళల ఆత్మగౌరవాన్ని పెంచిన ఉచిత బస్సు ప్రయాణం, సింగరేణి కార్మిక కుటుంబాల జీవన ప్రమాణాల పెంపు.. ఇలా ప్రతి పథకంలోనూ ఆయన సమతుల్యత స్పష్టంగా గోచరిస్తుంది.







ముఖ్యంగా ఇంధన శాఖా మంత్రిగా భట్టి ఆలోచనల నుంచి పుట్టిన సోలార్ ప్రాజెక్టులు కేవలం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు కావు.. అవి మహిళా సాధికారతకు సరికొత్త చిరునామాలు. స్వయం సహాయక మహిళా సంఘాల (SHGs) ఆధ్వర్యంలో నడుస్తున్న సోలార్ ప్లాంట్లు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చేస్తున్నాయి. ఒకప్పుడు ఉపాధి కోసం ఎదురుచూసిన చేతులే.. నేడు 'హరిత శక్తి'ని ఉత్పత్తి చేస్తూ ఆర్థిక స్వేచ్ఛను, ఆత్మవిశ్వాసాన్ని అనుభవిస్తుండటం ఒక విప్లవాత్మక మార్పు.

తెలంగాణలో పేదవాడికి పెద్దపీట వేసే ఆదర్శవంతమైన 'ఇందిరమ్మ రాజ్యం' స్థాపించడమే పరమ లక్ష్యంగా భట్టి విక్రమార్క అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి, త్యాగ నిరతికి నిలువెత్తు రూపం శ్రీమతి సోనియా గాంధీ దిశానిర్దేశం, దేశవ్యాప్తంగా జనం కోసం నడుస్తున్న నిరంతర జననేత రాహుల్ గాంధీ అడుగుజాడల్లో..పయనిస్తూ ఆయన తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన బాటలు వేస్తున్నారు. పాలన అంటే అధికార ప్రదర్శన కాదు.. బాధ్యతాయుతమైన సేవ అని నిరూపించిన అరుదైన వ్యక్తిత్వం ఆయనది. సీఎం రేవంత్ రెడ్డి గారితో కలిసి జోడెద్దులా రాష్ట్రాన్ని నడిపిస్తూ, జనం నడుమ నడుస్తూ, వారి కన్నీళ్లను తుడిచే భట్టి విక్రమార్క గ నేడు తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకు ఒక నమ్మకమైన భరోసాగా, ధీశాలిగా నిలిచారు.

ఈ 65వ జన్మదినోత్సవ శుభ సందర్భాన, తెలంగాణ ప్రగతి రథసారథి, ప్రజా హృదయ విజేత అయిన ఆ జననాయకుడికి తెలంగాణ సమాజం ముక్తకంఠంతో హృదయపూర్వక జన్మదిన జేజేలు పలుకుతోంది!. ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం 2047 నాటి డాలర్ ఎకానమీ ఆర్థిక లక్ష్యాన్ని ముద్దాడుతూ మరిన్ని విజయ శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిద్దాం!




Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com